REGD No. H 18 విడిప్రతి 0-25 పై. 25-11-66 శుక్రవారం

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 47

## గోవధ నిషేధంలో కామ్రేడ్లు?

గోవధ నిషేధం పేరుతో ఢిల్లీలో మొన్న జరిగిన హింసాత్మకప్రదర్శనలవెనుక కమ్యూనిస్టులు, ముఖ్యంగా చాంగేయుల రహస్యప్రమేయం లేకపోలేదని "కరెంటు" పత్రిక వ్రాస్తున్నది. ఈ సమస్యనాధారంచేసుకొని దేశంలో ప్రబలివున్న అసంతృప్తిని తాము ఏవిధంగా సమీకరణ చేసుకోవచ్చునో రైట్ కమ్యూనిస్టు కార్యాలయం తమ ముఖ్యులకు రహస్యసర్క్యులర్ జారీచేసిందని: జనసంఘంను గద్దెనుపట్టించాలనే ధ్యేయంతోనే వారు ఢిల్లీకతంగంలో రహస్యపాత్ర నిర్వహించారని వ్రాసింది. ఢిల్లీలో కాంగ్రెసుకు జనసంఘం తీవ్రపోటీగావుందిగనుక కాంగ్రెస్ వాదులు కొందరు వారికి చేయూతనివ్వకపోలేదని ఆ పత్రిక వువాచ.

## హైదరాబాదు లేఖ

## 'ఢిల్లీ ఛలో' అంటున్న ఆంధ్ర కాంగ్రెస్‌వాదులు

కనీసం వేయిమంది ఆంధ్ర కాంగ్రెస్ వాదులైన ఈ మాసాంతానికి ఢిల్లీనగరం చేరుకుంటారు. నాకు తెలిసిన దరఖాస్తు దార్లు కొందరు ఆమొక్కరిప్రయాణంతోనే తృప్తిపడక, తమ అభ్యర్థిత్వాన్ని అభిలషిస్తున్న తాలూకు కాంగ్రెస్ నాయకులు, సమితి అధ్యక్షులలాంటి ఇతర్లను తమ కనుకూలంగా సాక్ష్యంచెప్పడానికి కాబోలు ఢిల్లీ తీసుకెళ్తుతున్నారు. ఒక పార్లమెంటు సీటు అభ్యర్థి తన ఎలక్షను ఖర్చు అప్పుడే ప్రారంభమైందనీ ఇప్పటికే ఫలానా ఫలానా వారిని "కాంటాక్టు" చేయడానికి—వేలు ఖర్చులయిందనీ చెప్పారు.

క్రితంవారం "వ్యక్తిగత పని" పైన హైదరాబాదు వచ్చి వెళ్ళిన నీలం సంజీవ రెడ్డిగారు, విలేఖరులతో మాట్లాడుతూ బెంగాలు, గుజరాత్ అభ్యర్థుల కార్యక్రమమంతా రెండు మూడు గంటల్లో పూర్తియై పోయింది. ఈ రెండు ప్రదేశ్ ఎన్నికల సంఘాలుపంపిన పట్టికల్లో ఒక్క "కామా, ఫుల్‌స్టాప్"నుకూడా మార్పకుండా ఆమోదించామన్నారు. గుజరాత్ అభ్యర్థుల విషయమై కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలన

## చవాన్ నివేదిక ఎవరికి అనుకూలం?

చేసేటప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హితేంద్రదేశాయి వచ్చారట. వినా ఆయనతో ప్రత్యేకంగా సంభాషించవలసిన అవసరంకూడా లేకపోయింది. పశ్చిమబెంగాల్ విషయంలో, ముఖ్యమంత్రికాని, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుకాని రాలేదు. వినా ఏ మార్పు లేకుండా ప్ర. ఎ. సం. పట్టికను మంజూరు చేశారు. ముఠాలకు తగాయిదాలకు ఆలవాలమైన ఉత్తరప్రదేశ్‌లో 130 స్థానాలకు ఏకగ్రీవంగా ఎంపికలుచేశారు- మరి మన పరిస్థితో'అని వాపోయారు. ఈ రోజున మహా నాయకుడైన సంజీవరెడ్డి గారుఇలా వాపోవలసివచ్చినప్పటికీ, గుజరాత్‌లాంటి స్థితి ఆంధ్రలో ఎన్నటికీరాదని గత మూడు సంవత్సరాల చరిత్ర నిరూపిస్తున్నది. ఆంధ్రదేశంలో ఏకైక నాయకత్వం స్థిరంగా నెలకొనడం, అందరూ క్రమశిక్షణతో వ్యవహరించడం అనేది దాదాపు అసాధ్యమైనది.

ప్రకాశం పంతులుగారికి ఆంధ్ర ప్రజల్లో అసమానమైన ప్రేమాభిమానాలు వుండేవి. ఆయన పిలుపుపై లేక ఆయనకోసం ప్రజానీకం ఏమైనా చేసేది. అలాంటి నాయకునికి రాజకీయాధికారం లేకుండా చేయ

దానికి అందరూ, చివరికి ఆయన పేరుతోనే ప్రతకవలసిన సంజీవరెడ్డిగారు కూడా, కృషిచేసి కృతకృత్యులయారు. ప్రకాశం గారి నిర్యాణం తరువాత సంజీవరెడ్డిగారు ఆయన స్థాన మలంకరించడానికి పూనుకున్నారు. తమ కనుకూలంగాలేని వారిని, ఏనాటైనా తమకు ప్రత్యర్థులుగా తయారు కాగలవారిని ఒకొక్కరిని కాంగ్రెసునుండి తరిమివేసి, ప్రదేశకాంగ్రెస్ సంఘాన్ని తమ నమ్మిన బంట్లతో నింపుకున్నారు. నాయకుని ప్రేమ, అతని ఉదాత్తతలో విశ్వాసంవల్ల వచ్చిన అనుచర వర్గమైతే నాయకత్వం స్థిరంగా కొన్నికాలాలపాటు వుంటుంది రాజ్యాధికారాన్ని రాజాశ్రయాన్ని విరివిగా ఉపయోగించి సాధించిన నాయకత్వానికి సుస్థిరత వుండదు. అందుకే ఇంత కష్టపడినిర్మించుకున్న భవనం పునాదులే కదలనారంభించాయి. తన అనుచరవర్గం తిరుగుబాటునే ఎప్పటికప్పుడు సంజీవరెడ్డి గారుఎదుర్కొనవలసివచ్చింది. తన అనుంగు సహచరుడైన అల్లూరే తన పైకత్తి కట్టి నప్పుడు అతనిని పడగొట్టడానికి ఎలాంటి వుపాయాలనువన్ని ఎలాంటి వ్యక్తులను సంజీవరెడ్డిగారు వుపయోగించుకున్నారో, అలాంటి ఎత్తుగడను ఈనాడు బ్రహ్మానంద రెడ్డి వేశారు. తనకున్న అధికారాన్ని పూర్తిగా వుపయోగించి సంజీవరెడ్డిగారి కెటుపోయినా రాష్ట్రంలో చుక్కెదురయేట్టు చేశారు.

ఇప్పుడు సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి గార్ల మధ్య జరుగుతున్న రాజకీయ కుమ్ములాటలో విజయం ఎవరిదైనా కావచ్చును. కాని విజయం పొందినంతమాత్రాన గుజరాత్‌లో మురార్జీభాయి స్థానం ఆంధ్రలో ఎవరికీరాదు. రాజకీయాధికార వాంఛను తీర్చుకొనడంలోకూడా కనీసంగా అవలంబించవలసిన వ్యక్తిగత నియమాలను ప్రవర్తనాస్థాయిని అవలంబించే అలవాటు,శీలం లోపించినప్పుడే యిలాంటి స్థితి కలుగుతుంది.

దాదాపు మూడు సంవత్సరాల క్రితం సంజీవరెడ్డిగారి స్థానంలో బ్రహ్మానందరెడ్డి గారు ముఖ్యమంత్రియైనప్పుడు రాష్ట్రంలో కొంతవరకు స్వేచ్ఛావాయువులు వీచాయి. ఇది శుభమనుకున్నవారికి రానురాను ఆశాభంగం కలగనారంభించింది. తమపదవిని

—కొరవ 7 వ పేజీలో

# వ్యక్తిగతమైన అప్పీళ్లు

## సయోధ్యులకు శ్రీ సంజీవరెడ్డి సలహా?

(మా ప్రత్యేక విలేఖరి)

రాష్ట్రంలోని కాంగ్రెస్ వాదులంతా ప్రస్తుతం ఢిల్లీ ప్రయాణ సన్నాహంలో వున్నారు. ఆంధ్ర అభ్యర్థుల పరిశీలన డిసెంబరు 2 తేది ప్రారంభమవుతుందని, రెండు మూడు రోజులలో పూర్తి కావచ్చునని తెలుస్తున్నది.



ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు వగైరా అధికార వర్గీయులు 26 తేది బయలుదేరుతున్నారు. ఒక్క హైదరాబాదునుంచే ఢిల్లీకి నిన్నటి వరకు 146 మంది రైల్లో సీట్లు రిజర్వుచేసుకొని వున్నారట. రాష్ట్ర మంతటినుండి అయితే ఇంకెన్ని వందల మంది వుంటారో వూహించవచ్చు.

కేంద్ర ఎన్నికల సంఘధోరణి ఏవిధంగా వుండబోతుంది? సయోధ్యుల పోటీదారులిరా పరిశీలనకు తీసుకోబడబోవనే విశ్వసించ బడుతున్నది. హైదరాబాదుకు వచ్చిన ఏ. ఐ. సి. సి. పరిశీలకుడు శ్రీ చవాన్ సూచించినట్లు, ఇరు వర్గాల ప్రతినిధులను కలిపి సాధ్యమైనన్ని స్థానాలు సామరస్యంగా పరిష్కరింపజేయుటకు శ్రీ నీలం సంజీవరెడ్డి గట్టిగా ప్రయత్నిస్తున్నారని తెలుస్తున్నది. కాని అవిధంగా జరగ

—కొరవ 7 వ పేజీలో



## ఎలక్షన్ వార్తావళి

(3 వ పేజీకొరవ)

జి. పి. భట్నాగర్ - అనే ఆయన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఒపీనియన్ డైరెక్టరు - అంటే భారత ప్రజాభిప్రాయ సేకరణ సంస్థలోని ప్రముఖుడు అనవచ్చు. ఆయన వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని దేశంలో వివిధచోట్ల తమ సంస్థ తరఫున సర్వే జరుపుతూ జనరల్ ఎన్నికలపట్ల ప్రజాభిప్రాయమెట్లున్నదీ వరంపరగా 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రికలో వ్యాసాలు వ్రాస్తున్నాడు.

ఇప్పటివరకు ఆరు వ్యాసాలు కాబోలు వ్రాశాడు. ఇంకా తొమ్మిది వ్యాసాలందాకా వ్రాస్తారట. అవన్నీ ఆసక్తిదాయకంగా వున్నాయి. కేవలం గాలికబుర్లు కాకుండా, అధికారికమైన సర్వే లెక్కల్తోసహా ప్రజాభిప్రాయ విశ్లేషణను అందిస్తున్నాడు. ఈవారం వ్యాసంలో ఉత్తరప్రదేశ్ లో జరిపిన సర్వేను ఆధారం చేసుకొని ఉత్తరప్రదేశ్ లో కాంగ్రెసు పతనం వుండవచ్చునేమోనని శంకించాడు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రమంటే యిప్పటిదాక భారతదేశానికి ప్రధానమంత్రిని ప్రసాదిస్తూవస్తున్న రాష్ట్రంకదా!

వచ్చే ఎన్నికలకు సంబంధించి నాలుగు ప్రధాన నగరాల్లో జరిపిన శాంపిల్ సర్వేనుబట్టి ఆయన తేల్చిన అంశాలు:- బొంబాయి నగరంలో కాంగ్రెసుకు పట్టు బాగానేవుందని; కలకత్తాలో లెఫ్టిస్టులు, బంగ్లా కాంగ్రెసుల ప్రాబల్యంతో కాంగ్రెస్ తగ్గు ముఖం పడుతున్నదని; ఢిల్లీలో జనసంఘం, కాంగ్రెసుల మధ్య యించుమించు సమంగానే వున్నదని; ఇక మద్రాసులో డి. ఎం. కె. వారి పలుకుబడి కొంతవరకు తిరుగులేనిదిగా వున్నదని తేల్చాడు. కలకత్తా, ఢిల్లీ నగరాల్లో కాందిశీకుల వోట్లు గణనీయంగా వున్నాయని; ఢిల్లీ కాందిశీకులు చాలవరకు ప్రభుత్వ ధర్మకర్తృత్వ స్థితిని గర్హించేవారని, కలకత్తా కాందిశీకులేమో చాలవరకు ప్రభుత్వ ప్రమేయాన్ని ఆధారం చేసుకొని దాన్ని ఆలంబనగా చేసుకొన్న వారని తేల్చాడు. మన దేశంలో చాలవరకు ముందు నగరాలనుంచే యే వుద్యమమైనా, అభిప్రాయమైనా వ్యాప్తి చెందేదిగా వుంటున్నది గనుక యీ రకం పరిశీలనకు కొంత విలువ ఎక్కువగా వుంటుందనడంలో సందేహంలేదు.

• • •

కేరళలో కాంగ్రెసును పడగొట్టాలని ప్రతిపక్ష పార్టీలు కూడబలుక్కొని ఎన్నికలపొత్తు కుదుర్చుకొనే విషయంలో గండి పడ్డట్టే వున్నాది. అసెంబ్లీ సీట్లనైతే ఏదో సామరస్య పూర్వకంగా పంచుకొన్నారు గాని, పార్లమెంటు సీట్ల పంపకం వచ్చే సరికి పేచీలొచ్చి కూర్చున్నాయి. 133 అసెంబ్లీ సీట్ల పంపకం పొత్తుందానికి కట్టుబడివుంటూ, 19 పార్లమెంటు సీట్లకు మాత్రం తమిష్టంవొచ్చినట్టు పోటీపెట్టుకో వచ్చునన్నట్లుగావుంది వాళ్ళ వ్యవహారం. ఆమేరకు పొత్తుందంమీద ఆ ఏడు ప్రతిపక్ష పార్టీలవారు సంతకాలు చేసుకొన్నారు. ఈ పొత్తు ఎంత శుద్ధంగా పని చేయబోతుందో వేచిచూద్దాం.

• • •

ఒరిస్సాలో అనుకొన్నట్లుగానే జరిగింది. ఒరిస్సా కాంగ్రెస్ కమిటీ బిజూపట్నాయక్ పేరును అటు పార్లమెంటుసీటుకు, ఇటు అసెంబ్లీ సీటుకుకూడా సిఫారసుచేసింది. ఆయన శిష్యుడు మిత్రానుకూడా అసెంబ్లీకి పోటీచేయమనే వొత్తిడి వుందట. వీళ్లిద్దరిపై కొన్ని ఘోరమైన నేరారోపణలు, రాజకీయ పదవి దుర్వినియోగనేరాలు వెల్లడై, వాళ్ళు రాజీనామాలిచ్చి తప్పుకోవడం; దరిమిలా వీళ్లమళ్ళీ కాంగ్రెస్ తరఫున పోటీ చేయడానికి అర్హులా, కాదా అనే విషయాన్ని గూర్చి కేంద్రం తీవ్రంగా ఆలోచించాల్సి వుంది. పోతే కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, ప్రభుత్వ చీఫ్‌విప్ అయిన శ్రీ జగన్నాధరావు పేరును ఒరిస్సా కాంగ్రెస్ సూచించక పోవడం కేంద్రాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తినట్టున్నది. ఒరిస్సా కాంగ్రెస్ పంపిన పేర్ల జాబితాలో చాలవరకు పట్నాయక్ జేబు మనుషులుగానే వున్నారని తెలుస్తున్నది. ఇదీవరస!

—

## లోకవృత్తం

(3 వ పేజీకొరవ)

మైన కార్యసాధన చేశారని క్రామ్లేడు ప్రపంచమంతటా యెలుగెత్తి చాటినారు.

అంతటి అమెరికాకు అది ప్రతిష్ఠతో కూడిన సమస్యగా పరిణమించింది. శ్రమపడింది. అహర్నిశం కృషి చేసింది. రష్యాను తలదన్నింది అంతరిక్ష ప్రయాణానికి సంబంధించిన విద్యలో. తన జీవన విధానంలో ఎంతచేవ మిగిలివున్నదో అమెరికా ప్రదర్శించినది.

రష్యా ఇట్లన్నీ అమెరికాకు దీవనలైనది.

అంతేరష్యాపద్ధతికంటే అమెరికాపద్ధతి ఉత్తమమైనదని మేమిక్కడ నిరూపించదలచుకోలేదు. ఆరెంటికీ పోలిక లేదు. పోలికలేని పరిస్థితులను పోల్చి నిర్ణయాలివ్వడం బుద్ధితక్కువపని.

అమెరికా పుట్టిందొకరకమైన విప్లవంలోనుంచి. రష్యా పుట్టిందింకొకరకమైన విప్లవంలోనుంచి. ఇకమీద వర్ధిల్లబోయే రాజ్యాలు ఇందులో దేనిని ముక్కస్య ముక్కః అనుసరించబోదు. అనుసరించవలసిన అవసరం లేదు అనుసరింతా మన్నా సాగదు.

Political Science రాజకీయ శాస్త్రం అనే గ్రంథంలో అమెరికా రష్యా విప్లవాలు రెండధ్యాయాలు. మహాత్మ గాంధీ రచించినది అట్టిదే మరొక అధ్యాయం. నీగ్రో సమరంలో నేడు మార్టిన్ లూథర్‌కింగ్ (నీగ్రోగాంధి) సాగించే చర్త్రాత్మకమైన ఉద్యమం ఇంకొక అధ్యాయం. ఇదీ చరిత్రసారం.

—

## వారంవారం

( 3 వ పేజి కొరవ )

నందా నిర్గమనం, పాటిల్ ప్రవర వెలుగుతూవుండడం - మొన్నటి అతడి కలకత్తా ప్రసంగంతర్వాత - ప్రబలరు మరింత టీకాకును కల్గిస్తున్నది. ఏ ప్రతిపక్షనాయకుడూ సాహసించి పల్కలేని విధంగా పాటిల్ పల్కినాడు.

వింటారా అతడి వింతమాటలు? కాంగ్రెస్‌లో నానాగోత్రీకు చేరారు - పూర్తిగా పరస్పరం చుక్కెదురు అభిప్రాయాల వారున్నారు-ఇది బద్దలవుతుంది, తప్పదు-ప్రతిపక్షాలనుకున్నట్లు నేడుకాదు -దేశం ఈరెండు దశాబ్దాల పాలనలో పూర్తిగా చెడిపోయింది-ఆర్థికంగా, యితరత్రా అంతా గందరగోళమే-ఏదైనా మరొకపార్టీ బలంగావచ్చి అధికార స్వీకారంచేస్తే బాగుండునుగాని అవని జరగడం లేదని దుఃఖం కలుగుచున్నది. ఇదీవరస.

దేశానికి స్థిరమైన ప్రభుత్వాన్ని యివ్వటికి, రేపటికి ప్రసాదించగల కాంగ్రెస్ మహాసంస్థలోనుంచి దానిపై శ్రద్ధగలవారు తొలగిపోయేటట్లు చేయడం, అది భ్రష్టమయ్యేస్థితిని ఎదురుచూస్తూ ప్రగల్భించేవారు నాయకులై వుండడమా? ఈ విష్ణారమేమిటి అనే సంశయం కాంగ్రెస్ అభిమానులలో కలిగింది. ఎన్నికల ప్రచారం ఆరంభమయ్యేలోపల ఈసంశయం తీరడం అవసరం.

——


### దివ్యమయిన ఖాళీస్థలం అమ్మకం

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట వప్పులవీధి పార్కు తూర్పుశ్రేణిలో షుమారు 85 అంకణములు ఖాళీస్థలం విక్రయించబడును.

వలయువారు:-

**ఎస్. సోమయాజులుగారు,**

ఇంజనీరు, పొగతోట - నెల్లూరువారితో కల్సుకొని వివరములు తెల్సుకొనవచ్చును.



### నెల్లూరు సబ్ జడ్జి కోర్టులో

E. P. No. 164 of 1965.

S. C. No. 345 of 1964.

రాజా వెంకటనరసయ్య

—డిక్రీహోల్డరు - (వాది.)

మెట్టు చంద్రశేఖరరెడ్డి

—జె. డెట్టరు - (ప్రతివాది.)

ప్రతివాది తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని 19-12-66 తేదిన యేలము వేయుదురు. గాన పాటదారులు వచ్చి పాడుకోవచ్చును.

షెడ్యూలు:-

నెల్లూరు డి. రి. యిలాకా, నెల్లూరు స. రి. లో చేరిన గుండ్లపాలెం గ్రామములో నెం. 359 రు పట్టా దాఖలా.రీసర్వే నెం. 41 రు, యె 5-92 సెంట్లు మాగాణి భూమికి హద్దులు:- [తూ-ద] మెట్టు చంద్రశేఖరరెడ్డి, అ. నరసమ్మ (జె. డి. & తల్లి) తాలూకు భూములు [ప] వావిలేటిపాడు గ్రామము తాలూకు నెం. 38/2 రు లోని వీరు [ఉ] జె. డెట్టరు & తల్లి తాలూకు భూములు. యీ హద్దులలోని యె 5-92 సెంట్లు మాగాణిభూమిన్ని, ఇందుకు సంబంధించిన సమస్త పారుదలహక్కులున్నూ.

సర్కారుపాట రూ. 20,000/- లు.

—పి. వి నరసింహారావు.

డిక్రీహోల్డరు అడ్వకేటు.


